విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 11, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరిం చాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత

-4లో

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డిసి రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యం

- పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్

విశాలాంధ్ర-రాయచోటి: ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు రాయచోటి పట్టణంలోని గాంధీబజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయాన్ని ప్రారంభం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులను పట్టించుకునే వారే లేరని టిడిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు పడి ఎంతో నష్టపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడు తూ

మంత్రి టీజీ భరత్ పిలవంగానే రాయచోటి పట్టణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా మరిన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నా నన్నారు. గాంధీ బజార్లో ఎక్కువ మంది ఆర్యవైశ్యులు ఉన్నారని మీకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.

జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండె చప్పుడు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సమతా మూమెంట్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు దుద్యాల జయచంద్ర ఆధ్వర్యంలో సోమవారం కోడూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బుడిగి శివయ్యకు, ఇఓ వివి ప్రసాద్ రావుకు సీనియర్ దళిత నాయకులు వంకాయల శివయ్య, నగిరిపాటి సంతోష్ కుమార్, చిగురుపాటి శంకరయ్య, గంపల బాలసుబ్రమణ్యం తదితరులు కలిసి వినతి పత్రం సమర్పించారు.

దొంగతనాలు అరికట్టడంపై
ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కాలనీలు, గ్రామాలలో దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్ళేటపుడు సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంటిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. బంగారు, వెండి తదితర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం వల్ల దొంగతనానికి ఆస్కారం ఉండదన్నారు. ఇతర ఊర్లకు వెళ్ళేటపుడు పోలీస్ శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బహిరంగ ప్రదేశాలలో వెళ్ళేటపుడు బంగారు ఆభరణాలు కనిపించకుండా చీర కొంగు కప్పుకోవాలని సూచించారు. చోరీల నిరోధానికి వీలయిన వారు ఇంటి వద్ద సి.సి కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు.



6వ వర్ధంతి

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాలలో చెరగని స్థానాన్ని సంపాదించి మీరు మా నుండి భౌతికంగా దూరమై 6 సం॥లు గడిచినను మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. కీ॥శే॥ ఎస్. మహమ్మద్ హనీఫ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

మనుమలు, మనుమరాండ్రు
- FARIHA FATHIMA SYEDA
- ARSHIYA SHAIK
- FARHAN MOIN SYED
- ZOYA AARA SHAIK
- AAHIL MAHAMMAD SHAIK
- ASMARA SHAIK
- FAHAD ZAYN SHAIK
- ALEEZA AMNA SHAIK

కుమారులు: ఎస్. మహమ్మద్ యూనుస్, B.Sc., S.M.H. Jewellers; ఎస్. మహమ్మద్ ఇలియాస్ B.Tech., USA

కోడళ్ళు: షేక్ నాజియా; కె.షబాన

కుమార్తెలు: శ్రీమతి షేక్ ఫర్హానా (B.D.S), శ్రీమతి షేక్ రుక్సానా B.Tech.,

అల్లుళ్లు: సర్ఫ్రాజ్ మొయిన్ M.C.A. Hyd.; కె. రిజ్వాన్ B.Tech., M.B.A., USA

ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కడవకూటి వాండ్ల పల్లె సమీపంలో వెలసిన మరకత శివలింగం శివాలయంలో సోమవారం ధ్వజ స్తంభం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి మన్నేరి రాధాకృష్ణ. విజయలక్ష్మి. మన్నేరి శివశంకర్. ఇందిరా. జనార్ధన్. బాలు. లత. బాలిశెట్టి శ్రీనివాసులు. లక్ష్మీ కళ. లు హాజరై శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మహా గణపతి పూజ. పుణ్యావాచకం. గంగా మాత పూజ. కలశ పూజ. యంత్ర పూజ. మహా మంగళహారతి. అనంతరం పాటకచేరి . సాయంత్రం అగ్నిప్రతిష్ట.అగ్ని దీక్ష. హోమం మూల మంత్రము. మంత్ర జపాలు. జల నివాసం మంగళహారతి. ఆలయం వద్ద వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి కడవకుటివాళ్లపల్లెకు చెందిన రవి భజన బృందం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

సస్య రక్షణ చర్యలపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం : మండలం లోని రాచపల్లి, హసనపు రం గ్రామాలలో సోమవారం ఉద్యాన శాఖ అధికారి ని నాగమని అధ్వర్యంలో మామిడి పూత మరియు పిందే సమయంలో లో చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకి రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు పచ్చి పూత దశలో ఆశించే తేన మంచు పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు నివారణకు బుప్రోఫెజిన్ 1.5మి లీ. లీటర్ నీటికి మరియు కంటాఫ్ 2 మి లీ లీటర్ నీటికి మరియు అజాడిరెక్టిన్ 2 మి లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు.తెల్ల పూత దశలో ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయకూడదని తెలిపారు. మామిడి గోలికాయ దశ నుండి నిమ్మ కాయ దశ వరకు ఆశించే తోడిమ కుళ్ళు తెగులు నివారణకు అమిస్టార్ 1 మి లీ. లీటర్ నీటికి లేదా నాటివో 1 గ్రా. లీటర్ నీటికి పిచకారి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి రైతు సేవా కేంద్ర సహాయకులు అప్సర్, వెంకటరమణ మరియు రైతులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన మలేరియా అధికారి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారి మఠం మండల జరుగుతున్న కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి మనోరమ సోమవారం పర్యవేక్షణ చేయడం జరిగింది. ప్రతి విద్యార్థి ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి నులిపురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించాలని వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆమె తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మనోరమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తి గత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ మొదలగునవి ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి సంపత్ కుమార్, మలేరియా సబ్-యూనిట్ అధికారి నరసింహా రెడ్డి, డిఎంఒ ఆఫీస్ ఆరోగ్య విస్తరణాధికారి శివరాం రెడ్డి, విద్యార్థులు అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు శారద, ప్రత్యూష, కార్యకర్తలతో వైద్య సిబ్బంది కలిసి చిన్నపిల్లలకు నిలుపుతారు ఆల్బెండజోల్ మందులను నిందించారు. ఈ కార్యకమంలో పాఠశాల హాస్పిటల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్ధిని విద్యార్థులు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పి.పి కుంట గుడిసెలను ఎమ్మెల్యే తొలగించమనడం బాధాకరణం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల కేంద్రం లోని పిపి కుంట వద్ద ఇండ్లు లేని నిరుపేదలు సంవత్సర కాలంగా చిన్న పాటి గుడిసెలు రూములు కట్టుకొని జీవనం సాగిస్తుం టే వాటిని తొలగించాలని మొన్న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధా మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ.... పేదల పక్షాన అండగా నిలబడాల్సిన ఈ నియోజకవర్గ శాసన సభ్యురాలు పేదల గుడిసెలను తొలగించండి అని తీర్మానం చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రతి పేదవాడికి కూడు గుడు కల్పించాల్సిన ప్రభుత్వా లు కల్పించకపోవడంతో గత వైసిపి ప్రభుత్వం హయాంలోని పీ పీ కుంట వద్ద మండలంలోని నిరుపేదలు ఐక్యమై ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని చిమ్మ చీకట్లో రోడ్డు లేక త్రాగడానికి నీరు లేక పోయినప్పటికీ గత ఏడాదికాలంగా జీవనం సాగిస్తున్నారు అలాంటి వారికి అండగా నిల బడి న్యాయం చేయా ల్సిన శాసన సభ్యురా లు నిలబడలేదని కారణం ఏమంటే ఈ గోపవరం మండ లంలో ఉన్న వైసీపీ నాయకులకు స్థలాన్ని కట్టబెట్టాలని ఉద్దేశం తోనే ఇలాంటి నిర్ణయాలు చేయించారని ఆయన అన్నారు గోపవరం మండల ప్రజలతో ఓటు వేయించుకుని శాసన సభ్యురాలుగా ఎన్నికై ఆ ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి వైసీపీ నాయకుల మాటలు విని అధికారులు కూడా తప్పుదోవ పట్టించారని ఇప్పటికైనా ఎమ్మెల్యేకి ఏమాత్రం ఈ ప్రజ లపై సానుభూతి ఉం టే అండగా నిలబడి ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వాలని ఆయనకోరారు పేదల భూ పోరాటాల జోలికి ఎవరొచ్చినా సహించబోమని తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో పి.వి రమణ, పడిగే వెంకటరమణ పెంచల య్య ఇమ్మానియేల్ మండల నాయకులు ఖాదర్ బాషా ,వెంకటయ్య ఓబులేసు గురయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ రాజేష్ బాల ఓబులేష్ లక్ష్మయ్య నరసింహ శివ సుబ్బరాయుడు సుప్రజ రమాదేవి పాల్గొన్నారు.

దక్షిణకాశీగా శ్రీ రంగనాథ స్వామి ఆలయం

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని దక్షిణ కాశీగా పిలుస్తారు. ఏటా రెండు పర్యాయాలు స్వామివారికి బ్రహ్మోత్సవాలు, నూలు పోగు వసంతాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ లో నూలుపోగు వసంతాలు వసంతాలు, ఫిబ్రవరిలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. 16వ శతాబ్దంలో విజయనగర రాజవంశానికి చెందిన శ్రీ కృష్ణ దేవరాయలు నిర్మించిన రంగనాథ స్వామి ఆలయం ఒక చారిత్రాత్మక ప్రదేశం. ఈ ఆలయం విజయనగర రాజవంశం గొప్ప సంస్కృతి మరియు నిర్మాణ శైలిని గుర్తు చేస్తుంది. కావేరీ నది కర్నాటక, తమిళనాడులో శ్రీరంగపట్న వద్ద ఆది రంగ వద్ద, (శ్రీ రంగనాథ స్వామి ఆలయం) పులివెందులలో మధ్య రంగంగా శ్రీరంగం వద్ద అంత్య రంగ వద్ద మూడు చిన్న పవిత్ర ద్వీపాలను ఏర్పరుస్తుంది. ఆలయ చరిత్ర... శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని పరిశీలిస్తే ఘనమైన చరిత్ర ఉంది. విజయనగర సామ్రాజ్య కాలం నాటిదని చెప్పడానికి చరిత్ర ఉంది. ఆలయ ప్రాభవాలను చూస్తే సుమారు 6వందల సంవత్సరాల చరిత్ర శాసనాల ద్వారా స్పష్టమవుతుంది. అప్పట్లో సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవ రాయలువారు తిరుమల పర్యటన సందర్భంగా ఇక్కడకు విచ్చేసి ఆలయ పునరు ద్ధరణ పనులు చేపట్టినట్లు శాసనాలు చెబుతున్నాయి. శాలివాహన శకం 1431వ సంవత్సరంలో రాయలవారు ఇక్కడి విడిది చేసినట్లు కథసారాంశం ఉంది. రాయల వారి హయాంలోనే ఈ ఆలయానికి మహర్దశ కలిగినట్లు చరిత్ర ఆధారం గా తెలుస్తోంది. భారతదేశంలో ప్రసిద్ధి చెందిన మూడు రంగనాథస్వామి ఆలయా ల్లో పులివెందులలో నిర్మించిన రంగనాథస్వామి ఆలయం రెండవదిగా, శ్రీరం గంలో వెలసిన రంగనాథ స్వామి మొట్టమొదటిగా, పండరీపురంలో వెలసిన రంగనాథ స్వామి ఆల యం మూడవదిగా చెబుతారు. శ్రీకృష్ణ దేవరాయల వారి కాలం లో ఆలయం పూర్వవైభవం చాటుకుందని చెప్పవచ్చు. ఇక్కడ స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతుడై కొలువై ఉన్నాడు. ఒకప్పుడు ఆలయం పట్టణానికి దూరంలో ఉంది. ఆలయానికి వెళ్లాలంటే చీకిచెట్లు దాటుకుని వెళ్లాల్సి ఉంది. కాలక్రమేణా ఈ ప్రాంత వాసి డాక్టర్ వైఎస్ ముఖ్య మంత్రి అయ్యాక సుమారు అప్పట్లో రూ. 3కోట్లతో అభివృద్ధి పనులకు అంకురా ర్పరణ చేశారు. అలాగే పట్టణం కూడా విస్తరించింది. ఆలయానికి వెళ్లడానికి చక్కటి రహదారి కూడా ఉంది. ఆలయం ఆవరణంలో చూడచక్కని పార్కులు ఏర్పాటు చేశారు. వేసవిలో ఈ పార్కులు చల్లదనాన్ని పంచిపెడతాయి. ఇతర ప్రాంతాల వారు కూడా పట్టణానికి వస్తే పార్కును చూడకుండా వెళ్లలేదు. కాగా గత నాలుగేళ్లుగా ఈ పార్కు చక్కటి వాతా వరణాన్ని అందిస్తూ పులివెందు లకు తలమాని కంగా నిలిచింది. ఆధ్యాత్మిక చింతనాపరుల కు పుట్టినిల్లుగా వెలసింది. ఏది ఏమైనా శ్రీరంగనాథ స్వామి ఆల యం దక్షిణ కాశీగా పేరుగాంచిందని చెప్పడంలో సందేహం లేదు. ఈ నెల 19వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందా లని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం ద్వారా మంజూరైన రూ.14,61,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరు తుంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండలం తెలుగుదేశం నాయకులు గడ్డం అమర్నాథ్ యాదవ్ పాల్గొన్నారు.

గండి ఈవోపై గవర్నర్ ఫిర్యాదు

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా చక్రాయిపేట మండలం మారెళ్ళ మడక గ్రామం గండిక్షేత్రం ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ వీరాం జ నేయ స్వామి వారి ఆలయ కార్యనిర్వహణా ధికారి జె. వెంకటసుబ్బయ్య పై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు డిజిటల్ లెటర్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు గండిచైర్మెన్ కావాలి కృష్ణ తేజ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గండి క్షేత్రానికి జులై 2024లో తాత్కాలిక ఈవో జె. వెంకటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి అనేకం తరచూ ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మా దాయ శాఖ చట్టం -1987 లోని నియమ నిబంధనలకు వ్యతిరేక కార్యక్రమాలు కార్యక్రమాలు చేస్తున్నందుకు శాఖా పరమైన విచారణ జరిపించాలన్నారు. శ్రీ వీరాంజ నేయ స్వామి వారి ఆలయానికి మహా కుంభాభిషేకమును జరిపించి ఆలయాన్ని పునర్ ప్రారంభించాలని లేఖలో గవర్నర్ విన్నవించినట్లు ఆలయ చైర్మన్ కావాలి కృష్ణ తేజ మీడియాకు తెలిపారు.

ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆల్బెండా జోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్ర మంలో అదనపు డీఎంఅండ్‌హెచ్ఓ రవిబాబుతో పాటు డాక్టర్లు శ్రీనాథ్‌రెడ్డి, జ్యోత్స్న, ప్రియాంక, డిప్యూటీ డీఈవో మీనాక్షి ఎంఈఓ శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు రామాంజనేయరెడ్డి, పిహెచ్‌సీ సూపర్ వైజర్ ఓబులేసు పాల్గొన్నా రు. విద్యార్థులతో ఆల్బెండాజోల్ మాత్రలు మింగించారు.

పశువుల యజమానులు ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మండలంలోని ఆవు పశువుల యజమానులు అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు అందిస్తున్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జి. సునీల్ తెలిపారు. సోమవారము బద్వేల్ మండలంలోని జోగి రెడ్డి గారి పల్లె ,తిప్పనపల్లె తదితర గ్రామాలలో పర్యటించి పలువురు రైతులకు ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు. సంపూర్ణ పశుదాన్ కవాచ్ స్కీమ్ కింద 5 సంవత్సరాలు దాటిన ఆవు మరియు పశువు కు ఈ బీమా వర్తిస్తుందని, ఇందుకోసం ఒక సంవత్సరం ప్రీమియానికి 5 శాతం, రెండు సంవత్సరాలకు అయితే 8 శాతం, మూడు సంవత్సరాలు అయితే 11.75% భీమా చెల్లించాల్సి ఉంటుందన్నారు. బీమా చేయించుకునే రైతులు పశువుల హెల్త్ సర్టిఫికెట్, రైతు ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం, నామిని ఆధార్ కార్డు అందించాలని వివరాలకు 7013783124 నెంబర్ ను సంప్రదించాలన్నారు. పాలసీ చేసిన 15 రోజుల నుంచి ఈ బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బీరం జయ సుబ్బారెడ్డి, బొంతా గోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను ప్రారంభించిన బ్యాంకు మేనేజర్

విశాలాంధ్ర- రామాపురం: మండలం పరిధి లోని స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ఏపీజీబీ మేనేజర్ ఇంతియాజ్ ప్రారంభించారు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ మండల వ్యవసాయాధికారి, అధికారులు స్టాల్ ను సందర్శించి కొనుగోలు చేసి ఉత్పతుల పై అభిప్రాయాన్ని పకృతి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మండలం లో వున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యొక్క ఏ గ్రేడ్ మోడల్, ఏ టి ఏం మోడల్ రైతుల మోడల్స్ నుండి పండించిన ఆకుకూరలు, కూరగాయలు, దుంప కూరలు, తీగ జాతి కూరలు మార్కెటింగ్ చేయడం జిల్లా లో మొత్తం 25 మండల లు, జిల్లా కలెక్టరేట్ లో ఈ విధంగా రైతులకు ఆరోగ్య కరమైన ఉత్పత్తులను అందించే కార్యక్రమం డిపిఎం ప్రవీణ ఆధ్వర్యంలో చేపడుతున్నట్టు జూ. పి ఈ పవన్ తెలిపారు. కార్యక్రమంలో వై. నాగమణి ఏం టి పద్మావతి, ఎల్ వన్ వెంట రామిరెడ్డి, సుధాకర్ మండల క్యాడర్ లు పాల్గొన్నారు.

వైవీయూ దూరవిద్యలో కూచిపూడి, భరతనాట్యం సర్టిఫికెట్ కోర్సులు

విశాలాంధ్ర- కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో దూర విద్య కేంద్రం (సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్) ద్వారా కూచిపూడి, భరతనాట్యం కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి సమక్షంలో కులసచివులు ఆచార్య పుత్తాపద్మ , ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి, ఆచార్య తప్పెట రామప్రసాద్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ బాబు ధర్మవరం కూచిపూడి కళా కేంద్రం కార్యదర్శి కె.ఎల్. కళ్యాణ్ చక్రవర్తి, అధ్యక్షులు కె. మంజుల, గౌరవ సలహాదారు నటరాజ కృష్ణమూర్తి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సిలర్ మాట్లాడుతూ ఈ ఎంఓయూ ద్వారా ఏడాది వ్యవధిగల సర్టిఫికెట్ కోర్సులు దూరవిద్య ద్వారా అందుబాటులోకి వస్తాయన్నా రు. కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ కోర్సులను దూర విద్య ద్వారా అందుబాటులోకి తెచ్చామన్నారు. భవిష్యత్తులో పోస్ట్ గ్రాడ్యు యేషన్ కోర్సులను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్బం గా ఒప్పందంలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ టి సురేష్ బాబు పాల్గొన్నారు.

వసంతోత్సవంగా మారిన బిటెక్ రవి జన్మదినోత్సవం

భారీగా తరలివచ్చిన కూటమి శ్రేణులు- వెల్లువెత్తిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి జన్మదినోత్సవ వేడుకలు వసంతోత్సవంలా మారాయి. ఆయన జన్మదిన వేడుకలకు భారీగా కూటమి శ్రేణులు తరలిరా వడం తో సోమవారం టిడిపి కార్యాలయం కిక్కిరిసింది. శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ప్రజానేతకు జన స్పందన వెల్లువెత్తడంతో నియోజకవర్గంలో సందడి వాతావరణం నెలకొంది. కేకుల కటింగ్ కార్యక్రమాలతో యువత కదం తొక్కింది. పులివెందులలో తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు జనం క్యూ కట్టారు. నిరాడంబర జీవితాన్ని ఆస్వాదించే పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) గారు నేడు 55వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. నీతి, నిజాయితీతో కూడిన వ్యక్తిత్వంతో అశేషంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రతి ఏడాదిలానే తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవడానికే బీటెక్ రవి గారు ఇష్టపడినా, పార్టీ శ్రేణులు, అభిమానులు మాత్రం భారీగా నిర్వహించడానికే మొగ్గు చూపారు. బీటెక్ రవితో ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాణసంచా కాల్చారు. జై బీటెక్ రవి అనే నినాదంతో పులివెందుల నియోజకవర్గం మార్మోగింది. తమ అభిమాన నేత జన్మదినం సంద ర్భంగా సోషల్ మీడియా వేదికగా బీటెక్ రవి సైన్యం విజృంభించింది. సామాజిక మాధ్యమాల్లో బీటెక్ రవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ హోరెత్తించారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం నాయకులు బీటెక్ రవి గారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. అక్కడకు విచ్చేసిన ప్రతిఒక్కరూ బీటెక్ రవిని నేరుగా కలసి, మనసారా పలకరించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. యువత సెల్ఫీలు తీసుకున్నారు.

నారాయణ విద్యాసంస్థలపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-చెన్నూరు : నారాయణ విద్యా సంస్థలలో విద్యార్థుల పట్ల అక్కడ సిబ్బంది వ్యవహరి స్తున్న తీరుపై అధికారులు విచారణ చేపట్టాలని కమలాపురం వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం కన్వీనర్ గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమ వారం ఆయన చెన్నూర్ లో విలేకరులతో మాట్లాడు తూ, నారాయణ విద్యార్థి సంస్థలలో విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని నారాయణ ర్యాంకుల పట్ల ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన లేదని ఆయన అన్నారు. స్టడీలో భాగంగా విద్యార్థులపై విపరీతమైన భారం మోపడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని దీనితో విద్యార్థులు బలన్మరణానికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొన్నటి దినం అనంతపురంలో ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా, ఇప్పుడు కడప నగర శివారు లోని చింతకొమ్మదిన్నె మండల పరిధిలోగల నారా యణ పాఠశాలలో కొప్పర్తికి చెందిన 9వ తరగతి చదువుతున్న మదన్ మోహన్ రెడ్డి అనే విద్యార్థి హాస్టల్ గదిలోని ఉరి వేసుకుని మృతి చెందడం బాధాకరమని ఆయన అన్నారు. ఇలా ర్యాంకులు సాధించాలని విద్యార్థులపై మానసిక ఒత్తిడి తేవడంతోనే విద్యార్థులు బలన్మరణానికి లోన వుతున్నారని దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి తో కూడిన విద్య అవసరమా అంటూ ఆయన ప్రశ్నించారు, విద్యార్థులు మాన సిక ఒత్తిడితో సంబంధం లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే తనకు ఉపాధ్యా యులు చెప్పిన పాఠాలు గుర్తుంటాయిని అలా కాకుండా ఒత్తిడితో కూడిన విద్యను అభ్యసించి నప్పుడు అతను మానసికంగా కృంగిపోవడం జరుగుతుందని దీనిపై విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఎప్పుడైతే విద్యార్థులు తమదైన శైలిలో విద్యాభ్యాస న్నాని పాటిస్తారో అప్పుడే మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆయన తెలిపారు. ఏది ఏమైనప్పటికీ నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థుల మరణాల పట్ల అధికారులు స్పందించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక గురుకుల పాఠశాలలో సోమవారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1 నుంచి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవడం ద్వారా కడుపులో ఉన్న నులిపురుగులు నివారించబడతాయని గుర్తుచేశారు. నులిపురుగుల సమస్య పిల్లలను కుంగదీస్తుందని శారీరక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు రక్తహీనతకు గురిచేస్తుందని ఆయన గుర్తుచేశారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పాటించడం జరుగుతోందని ఆయన వివరించారు. గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు ఆల్బెండజోల్ వినియోగించవచ్చునని ఆయన తెలిపారు. రక్తహీనత, ఆకలిమందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరేచనాలు, బరువు, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ మాత్రలను వినియోగించవచ్చునని వైద్యులు చెబుతున్నట్లు కమీషనర్ వివరించారు.

మద్యం అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పరిధిలో మద్యం అక్రమ అమ్మకాలు జరిపితే వారిపై చర్యలు ఉంటాయని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మఠం పుణ్యక్షేత్ర పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఏ కూల్ డ్రింక్ షాప్ లో చూసిన విచ్చలవిడిగా మద్యం అమ్ముతూ అధికంగా రేట్లు అమ్మకా లు చేస్తూ ప్రజల వద్ద దోచుకుంటున్నారని పత్రికలలో వచ్చిన కథనాల మేరకు మైదుకూ రు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించి మఠంలో మద్యం అమ్మకాలు కొనసాగిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇస్తామని ఆయన తెలిపారు. పుణ్య క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మంగారిని దర్శించుకు నేందుకు వస్తుండ డంతో విచ్చలవిడిగా మద్యాన్ని అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుం టున్నారని బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఎంతటి వారిపైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. ఎమ్మార్పీ రేటు కన్నా అధికం గా అమ్మకాలు జరుగుతున్నాయని తమ దృష్టికి కూడా వచ్చాయని అటువంటి వారిపై చర్యల కు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తా మని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

సూర్య నమస్కార ప్రదర్శనలో ట్రిబుల్ ఐటి విద్యార్థికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-వేంపల్లి: శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శనలో ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీ విద్యార్థి విజయ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల సిద్ధిపేట (హైదరాబాద్)లో నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కార ప్రదర్శన కార్యక్రమంలో 1,484 మంది పాల్గొన్నారు. వారు మొత్తం 4,02,154 సూర్య నమస్కారాలు విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి యోగా భ్యాసులు పాల్గొన్నారు. అధికంగా సూర్య నమస్కారాలు చేసిన వారిని ప్రత్యేకంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ ప్రదర్శనలో ఆర్కే వ్యాలీ విద్యార్థి విజయ్ అసాధారణ ప్రతిభను కనబరిచి తృతీయ స్థానం సంపాదించారు. విజయ్ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు ఎలాంటి ఆహారం విశ్రాంతి తీసుకో కుండా మొత్తం 1,456 సూర్య నమస్కారాలు పూర్తి చేసి, తన అద్భుతమైన పట్టుదల, క్రమశిక్షణ, మరియు మానసిక స్థిరత్వాన్ని ప్రదర్శించాడు. ఈ విజయంతో ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీకి గొప్ప గౌరవం దక్కింది. డైరెక్టర్ కుమార స్వామి గుప్తా ,డీన్, యోగా ఇన్‌స్ట్రక్టర్లు విద్యార్థులు విజయ్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

నగరంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చెత్త సేకరించాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలో శానిటేషన్ మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు సోమవారం కమిషనర్ . మనోజ్ రెడ్డి మార్నింగ్ విసిట్‌లో భాగంగా నాగరాజు పేట, కాగితాల పెంట, సెవెన్ రోడ్ సర్కిల్, వీరాస్వామి మన డిస్ట్రిక్ట్, కృష్ణ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ పనులను శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతాలలో పారిశుద్ధం నిర్వహణను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలను సానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. నాగరాజు పేట నారాయణ కాలేజ్ వద్ద నుండి కోటిరెడ్డి సర్కిల్ మరియు ఆర్టీసీ సర్కిల్ వరకు రోడ్డు ఇరువైపులా ఇంక్రోచ్మెంట్స్ తొలగించి చర్యలు తీసు కోవాల్సిందిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు.

పైడికాలువలో ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండలం పైడి కాలువ లోని అతి పురాతనమైన రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం ఆలయ వ్యవస్థాపకులు హరి నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా వార్షిక బ్రహ్మో త్సవాలు ప్రారంభమయ్యాయి. చెన్నకేశవ స్వామి మూల విరాట్ కు సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. గణపతి పూజ, గోపూజ వంటి ప్రత్యేక పూజ లు చేపట్టారు. అనంతరం నక్షత్ర, నవగ్రహ, సుదర్శన హోమములు. ఆయుష్య హోమము, ఋష్య శృంగ, పుత్రకామేష్టి యాగము నిర్వహించారు. సాయం త్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. 11న ఆశ్లేష పూజ మంగళవారం చెన్నకేశవ స్వామి ఆలయంలో వార్షికోత్సవాలలో భాగంగా అశ్లేష పూజ చేస్తున్నట్లు హరి నారాయణ స్వామి తెలిపారు.

జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో రాజు స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర- రాజంపేట: రాజు పాఠ శాలలో మూడ వ తరగతి చదువుతున్న తోకల భవేశ్ జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించి సత్తా చాటాడు. దీంతో సోమవారం పాఠశాల సిఈఓ గుంటి మడుగు రఘురామరాజు, ప్రధా నోపాధ్యా యులు మోహన్ రెడ్డి, అకడమిక్ ఇన్ ఛార్జ్ హబీబ్ లు విద్యార్థిని అభినం దించి ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా రఘురామ రాజు, మోహన్ రెడ్డి, హబీబ్ లు మాట్లాడుతూ అబాకస్ లో ప్రతిభ చూపితే గణితంపై మంచి పట్టు సాధించవచ్చ న్నారు. విద్యార్థులు అబాకస్ పై శిక్షణ పొందితే ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులం దరూ బాగా చదివి అన్ని పరీక్షల్లో ను మంచి మార్కులు తెచ్చుకొని ఎంతో కష్టపడి చదివిస్తు న్న తల్లిదండ్రులకు సంతోషాన్ని, మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

..న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యా దుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడా నికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు , డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సి పాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ కార్యాలయావరణంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి రెడ్డి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.రైతుల పంటలకు మద్దతు ధర అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన మేర ఉచిత విద్యుత్తు అందించి భవిష్యత్తులో రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి రాష్ట్ర రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి అమలవుతున్న వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు. అన్న క్యాంటీన్ నిర్వాహణ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ తదితర సంక్షేమ పథకాల అమలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు రాష్ట్రం కసరత్తు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు నిర్వహణ మరియు గోకులం షెడ్లను ఏర్పాటు చేయడం పై తదితర కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు సింగం నాగేశ్వర్ రెడ్డి, డీకే కొండారెడ్డి, నాయకులు,అధికారులు రైతులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఓటర్ లిస్టు మీద విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సోమవారం కడప కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి మాట్లాడుతూ మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాల గురించి తీవ్రంగా విమర్శించారు. మహారాష్ట్రలో గత ఐదేళ్లలో చేరిన ఓటర్ల కంటే, కేవలం ఐదు నెలల్లోనే అధిక సంఖ్యలో ఓటర్లు చేరడం అనుమానాస్పదంగా ఉందని ఆమె అన్నారు. ఢిల్లీలో జరిగిన శుక్రవారం విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఎన్సీపీ-ఎస్పీ నేత సుప్రియా సూలే, శివసేన నేత సంజయ్ రౌత్ మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్యకాలంలో 39 లక్షల ఓటర్లు కొత్తగా చేర్చబడటం పలు అనుమానాలకు తావిస్తున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్నారు. కానీ ఇంతవరకు ఎలక్షన్ కమిషన్ గానీ, మహారాష్ట్ర ప్రభుత్వం గానీ ,కేంద్ర ప్రభుత్వం గానీ సమాధానం ఇవ్వలేదని ఆమె విమర్శించారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం ఎందుకు స్పందించడం లేదని విజయ జ్యోతి ప్రశ్నించారు. మహారాష్ట్రలో కొత్తగా చేరిన ఓటర్ల మొత్తం సంఖ్య, ఒక రాష్ట్రం జనాభా అయిన హిమాచల్ ప్రదేశ్ జనాభాకు సమానమని ఆమె వివరించారు. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను అందించి, ఈ అంశంపై పారదర్శకత తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ డేటా ప్రకారం మహారాష్ట్రలో జనాభా 9.54 కోట్లు కాగా, ఓటర్ల సంఖ్య 9.7 కోట్లు కావడం ఆశ్చర్యకరం. ఎన్నికల సంఘం పారదర్శకంగా లేకపోతే ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నదనే అభిప్రాయం కలుగుతుందని విజయ జ్యోతి విమర్శించారు. ఎన్నికల సంఘం పారదర్శకతను పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని సీరియస్గా తీసుకొని వెంటనే విచారణ జరిపించాలని డీసీసీ అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్ చేశారు.

మాతంగమహర్షి సంత్ రవిదాస్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర - ఒంటిమిట్ట : వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట లో భారతదేశంలో మొట్టమొదటిసారిగా టీటీడీ వారి ఆధ్వర్యంలో ఆది జాంబవంతుని 50 అడుగుల విగ్రహ మూర్తిని ప్రతిష్టించిన ప్రాంగణంలో మాదిగల ఆది గురువు అయినటువంటి శ్రీ మాతంగ మహర్షి మరియు కాశీ పట్టణంలో చర్మకార వృత్తిలో జన్మించి నేడు దైవంగా పూజింపబడుతున్న శ్రీ సంత్ రవిదాస్ గారి జయంతి మాఘమాసం పౌర్ణమి నాడు దేశవ్యాప్తంగా ఉత్సవాలను జరుపుకుంటారు. అందులో భాగంగా ఒంటిమిట్టలో ఆది జాంబవ ధర్మ రక్షా సమితి బీ ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో 12 తేదీన జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నామ్మ ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మడకశిర శాసనసభ్యులు/ టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు లీడ్ క్యాంప్ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ పిల్లి మాణిక్యరావు శ్రీమాతంగ మహపీఠా పీఠాధిప తులు పూజ్య ఆది శ్రీ నూకల రవీంద్ర స్వామిపాల్గొంటారు, కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా మాదిగ కుటుంబాల సమేతంగా పాల్గొనాలి, అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఒంటిమిట్టకు వచ్చిన సందర్భంగా విలేకరులతో సోమవారం మాట్లాడుతూ ఆది నుంచి మాదిగలకు ఒక విశిష్టమైన వంశ పరంపర చరిత్ర ఉన్నది, అయితే కొందరు అగ్రవర్ణాల వారు మాదిగలు చనిపోయిన పశు వుల చర్మాలు తీస్తున్న నేరానికి మమ్ములను సమాజానికి అంట రాని వారిగా చేశారన్నారు. అంటరానితనం నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిర్మూలన జరగడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, మా చరిత్రను మేమే బయటికి తెస్తాం మేము ఎవరికీ తక్కువ కాదు మా చరిత్ర మాకు తెలియక ఇతరులు చెప్పే అసత్యాలు నిజమేనని నమ్మి మోసపోయాం, సృష్టికి మూలపురుషులమైన మేము అంటరానివారం ఎలా అవుతామని దండు వీరయ్య మాదిగ ప్రశ్నించారు, అగ్రవర్ణాల ఆపోహలను తొలగించేందుకు మాదిగల చరిత్ర పుట్టు పూర్వత్రాలను సమాజానికి తెలియజేయడానికి ఈ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి హిందూ బంధువులందరూ హాజరుకావాలని దండువీరయ్య మాదిగతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ ధర్మ రక్ష సమితి ప్రాంత ప్రముఖ్ అధిశ్రీ కే నాగభూషణంగారు పొద్దుటూరు మండల ఉపాధ్యక్షులు చాపాటి బాల నరసింహులు ఆర్ఎస్ఎస్ కార్యవాక్ పి వేణుగోపాల్ రాజు నరవకట్టపల్లె మాజీ ఉపసర్పంచ్ బందెల నాగరాజు జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంతోనే అభివృద్ధి సాధ్యం
టీడీపీ ఇంచార్జి భూపేష్

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని జమ్మల మడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి తెలిపారు. సోమ వారం మధ్యాహ్నం మండలంలోని దుగన పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మాల పెద్దమ్మ గుడి ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భూపేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాల కున్న కూడా సంక్షేమ పథకాల అమలుకు కార్యాచరణ సీఎం చంద్రబాబు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నా రు. రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు తప్పకుండ జూన్ నెల నుండి ప్రారంభమా వుతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నేతలు సూర్య పెద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, మండల కన్వీనర్ పాపిరెడ్డి క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, నేతలు రవీంద్రనాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్, మాజీ ఎంపిటిసి నరసింహులు, హుస్సేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె మండలం తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణపై హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా అవగాహన కలిగించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు పంపిణీ చేశారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించవచ్చు, 1-2 ఏళ్ల లోపు పిల్లలకు సగం మాత్ర పొడి చేసి నీటి లో కలిపి ఇవ్వాలి. 2-3 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేయాలన్నారు. అలాగే 3-19 ఏళ్ల పిల్లలు పూర్తి మాత్రను నమిలినతరం నీరు త్రాగాలన్నారు. నులిపురుగుల బారిన పడకుండా రెండు చేతులు పరిశుభ్రంగా వుంచు కోవాలి. వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కూర గాయలు పండ్లు శుభ్రమైన నీటితో కడగాలి.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలి బహిరంగ మలవిసర్జన చేయ కూడదు. మరుగు దొడ్డి కి వెళ్ళేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలి. వారానికి ఒకసారి చేతి వ్రేళ్ళ కు గోర్లు తీసుకోవాలి. ఆహారాన్ని ఎప్పుడూ కప్పి ఉంచాలి.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ సుగుణమ్మ, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎంలు నాగస్వర్ణ, ఆశా లు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-రాజంపేట : రక్తదానం ప్రాణ దానంతో సమాన మని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలిపారు. ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ నాగేశ్వర రాజు, వైద్యాధికారిణి శుభశ్రీ మరియు మరియు అన్నమాచార్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నమాచార్య యూనివర్సిటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ మానవ దేహంలో రక్తం అత్యంత కీలకమైన పదార్థమని, అత్యవసర సమయాలలో రక్తదార్థము కనుగొనడం చాలా కాలిష్టమైన అంశమని, అందుకే రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ నాగేశ్వర రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చు నని, రక్తదానం చేసిన రెండు నుంచి మూడు రోజుల్లోనే మళ్లీ రక్తం పునరుత్పత్తి జరుగుతుందని, ఏడాదిలో కనీసం ఒక్క సారైనా రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండ వచ్చునని తెలిపారు. అన్నమాచార్య ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఓబుల పతి మాట్లాడుతూ విద్యార్థుల నుండి 102 రక్తం మూణాలు సేకరిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివ ర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మల్లికార్జున రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘునాథ్, కడప రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి ఆలయానికి భూమి పూజ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండల పరిధి లోని గూడెం చెరువు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించ బోయే ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ నగర్ కాలనీలో పలు ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా స్థానిక నాయకులు, పంచాయతీ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయా లన్నారు.అలాగే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింగం నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కర్బూజా,బీర పంటను కాల్చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : వేసిన పంట మరి కొద్ది రోజుల్లో చేతికి అందొస్తున్న సమయంలో పంటకు నీరు అందించడానికి వేసిన డ్రిప్పులలో డీసిల్ పోసి పంట మొత్తాన్ని ఎవరో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చేశారంటూ రెడ్డయ్య అను రైతు తన ఆవేదన వ్యక్తం చేసాడు. నాలుగు రోజుల క్రితం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మాసాపేట గ్రామానికి చెందిన పాత గొల్లపల్లిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాలను లోకి వెళితే రెడ్డయ్య అను రైతు రోజు కూలిగా పనిచేస్తూ ఉండేవాడని, సకాలంలో పనులు లేకపోవడంతో తనకు తెలిసిన వ్యక్తి వద్ద నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని దానిలో కర్బూజా మరియు బీర సాగును చేశానని తెలిపాడు. అప్పులు చేసి పంటలు వేశానని ఇలా జరగడంతో పూర్తిగా నష్టపోయానని సంబంధిత ప్రభుత్వ అధికారులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని లేకపోతే తనకి ఆత్మహత్య శరణ్యమని బాధిత రైతు రెడ్డయ్య వాపోతున్నాడు.

సమస్యల పరిష్కారానికే ప్రజా వేదిక: తహసీల్దార్

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజా సమస్యల పరి ష్కా రం కోసమె ప్రజా వేదికను నిర్వహిస్తు న్నన్నట్లు తాసీల్దార్ భాగ్యలత పేర్కొ టన్నా రు. సోమ వారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బందితో కలిసి ఆమె గ్రీవెన్సెల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు,ప్రజలను నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండల పరిధిలో ఎక్కువగా భూ సమ స్యలపై ఫిర్యాదులు వస్తున్నట్లు ఆమె అభిప్రాయ పడ్డారు. మండలకేంద్రంలోని పాపిరెడ్డి గారిపల్లెకు చెందిన అక్కయ్య తన భూమి 24 సెంట్లు ఆక్రమణ కు గురైనట్లు ఫిర్యాదు చేశారు. తాసీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ మండలపరిధిలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరి ష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నులిపురుగులు మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల పరిధి లోని పేద నేనికా ల్వ పంచాయతీ లోని ఎంపీపీ పాఠశాలలో సోమవారం నులిపురుగుల నివారణలో భాగంగా రాయవరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్త పల్లి ఉర్దూ మరియు ఎంపీపీ పాఠ శాలలో విద్యార్థు లకు మాత్రలను డాక్టర్ శేఖర్ రెడ్డి మింగించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ వీర నారాయణ ఎల్లమ్మ,లక్ష్మిదేవి, రెహానా పాల్గొన్నారు.

నాణ్యవంతంగా సీసీ రోడ్లు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్లను పంచా యతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్రనాయక్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్లను నాణ్యతగా వేయాలని అధికారులకు గుత్తేదారులకు సూచించారు,అనంతరం మాచిరెడ్డి గారిపల్లె పంచాయతీ పాలెంగడ్డ దబికికి, పెద్దపల్లి, తిమ్మసముద్రం పంచాయతీ దిగువపల్లి, పెద్దబలిజ పల్లె, సుండుపల్లె ఎమ్మార్వో ఆఫీస్ వీధి సీసీ రోడ్ల నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ జయసూర్య పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

విశాలాంధ్ర - సిద్దవటం : పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని అంగన్వాడీ కార్యకర్త బి.సుబ్బలక్షుమ్మ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా మండలంలోని మాధవరం-1 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అంగ న్వాడీ కార్యకర్త మాట్లాడు తూ.. చిన్న వయస్సులోనే పిల్లల్లో నులిపురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకత పెరిగి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత పాల్గొన్నారు.

ఆరు ఇళ్లలో దొంగతనం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల వద్ద గల ఆర్టీపీపీలోని వీవీ నగర్లో సోమవారం మధ్యాహ్నం ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఏఈ పద్మ ఇంటిలో సుమారు రూ.1.30 లక్షల నగదుతో పాటు ఆరు తులాలు బంగారు చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. మిగిలిన వారి ఇళ్లలో చోరీకి ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలాన్ని జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వర్ రావు పరిశీలిం చారు. అనంతరం డాగ్ స్క్వాడ్తో పోలీసుల విచారణ చేపట్టారు.

నీళ్లు రాక అల్లాడుతున్న ప్రజానీకం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలోని 23 వ డివిజన్ శ్రీహరి రావు వీధి నాగ రాజు పేటలోని నారాయణ కళాశాల వెనుక వైపున గత నాలుగు రోజుల నుండి కొళాయిలకు నీళ్లు రాకపోవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నీటి ఎద్దడి వల్ల ప్రజలు విసిగించుకుంటున్నారు. గతంలో ఎన్నోసార్లు పెన్నా నది ఎండిపోయి నీళ్ల నగరానికి సరిగా అందనటువంటి సమయంలో కూడా నాయకులు సకాలంలో స్పందించి నగరానికి నీళ్లు తీసుకొచ్చిన ఘనత ఉందనే ఉంది. ప్రస్తుతం పెన్నా నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ నగరానికి నీళ్లు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఈ విషయమై సంబంధిత వారిని వివరణ త్వరగా రోజు మార్చి రోజు నీళ్లు సరఫరా చేస్తున్నామని పైపు రిపేర్ వల్ల ఒక్కరోజు నీటి సరఫరా కానందువలన ట్యాంకర్లతో సరఫరా చేయించామని ఎక్కడ నీటి కొరత రాకుండా చూసుకుంటున్నామని తెలిపారు. ఎట్టికేలకు వాళ్ళ కాలనీకి నీళ్లు సరఫరా కావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : ఫిబ్రవరి 6, 7, 8 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా జరిగాయి. ఈ మహాసభల్లో ఎఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కార్యనిర్వాహక కార్యదర్శులు పెద్దుల్లపల్లి ప్రభాకర్, ఈర్లమూతక శరత్ కుమార్, చెప్పలి శివ నాగేంద్రలను రాష్ట్ర సమితి సభ్యులు గా ఎన్నుకోవడం జరి గింది. వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ కొప్పర్తి పారిశ్రామిక వాడ కారి డార్ ను ఏర్పాటు రాష్ట్ర, జిల్లాలోని నిరుద్యోగుల సమస్యలు యువత హక్కుల పైన భవిష్యత్ కార్యాచరణ వేదికగా మహాసభలు జరిగాయని ఈ మహాసభల వేదికగా రాష్ట్రం లోని రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగం లేక ఉపాధి యువత హక్కులపైన పోరాడతామని వారు పేర్కొన్నారు.

జడ్పీ పాఠశాలను సందర్శించిన డిప్యూటీ ఈఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సోమవారం ప్రొద్దుటూరు డివిజన్ డిప్యూటీ ఈవో మీనాక్షి సందర్శిం చారు. పాఠశాలలో జరుగుతున్న పరీక్షపై చర్చా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులతో ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరికీ వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమన్నారు. బాలురు పిచ్చిపిచ్చి హెయిర్ స్టైల్ లతో పాఠశాలకు వస్తే పాఠశాల ఆవరణంలోనే రజకులను పిలిపించి వారి చేత జుట్టు కత్తిరింప చేస్తానని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. అలాగే బాలికలు పద్ధతిగా రెండు జడలు వేసుకుని రిబ్బన్లు కట్టుకొని పాఠశాలకు రావాలని సూచించారు. బయట తిరిగే పిల్లలకు పాఠశాలల్లోని విద్యార్థులకు తేడా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రత యూనిఫామ్ సక్రమంగా ఐడికి వేసుకొని రావడం వలననే తేడా తెలుస్తుందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలోనే విద్యను అభ్యసించాలని అప్పుడే విద్యార్థులు మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆమె తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల మెయిన్ను ఆమె సందర్శించారు. పాఠశాల పరిసరాలను గమనించి పరిశీలించి ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణలో లోపాలు ఉంటే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల ఎంఈఓ శివ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

మంత్రి టిజి భరత్కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : పరిశ్రమ లు మరియు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ రాయచోటి పర్యటన సందర్భంగా ఆదివారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయనకు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి టిజి భరత్ రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం ప్రారంభోత్సవానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మంత్రివర్యులకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు.

ఉలవ పంటకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని దండేవాళ్లపల్లె గ్రామానికి చెందిన పెద్దవీటి వెంకటేష్, రవికుమార్, నాగేశ్వర్, చంద్రశేఖర్ రైతులు దాదాపుగా 16 ఎకరాలలో ఉలవ పంటను సాగు చేశారు. ఉలవ పంట బాగా పండిందని, ఆది వారం కోసిన ఉలవ పంటను ఒదుపుకొని కళ్లంలో వేసి ఉండగా ఎవరో గుర్తు తెలియ ని వ్యక్తులు ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఉలవ పంటకు నిప్పంటించడం తో వెంటనే పెద్దవీటి వెంకటేష్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్లో ఆదివారం సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేయగా అప్పటికే ఉలవ పంట పూర్తిగా అగ్నికి ఆహుతయింది. దాదాపుగా 16 ఎకరాలలో సాగుచేసిన ఉలవ పంట చేతికొచ్చిందని రైతులు ఎంతో సంతోషించే తరుణంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు లబోదిబోమ న్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు రైతులు తెలిపారు. దయచేసి మాకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకో వాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

సద్గురు కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర- సిద్దవటం : మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి శివునిపల్లి సమీపాన సద్గురు కాశిరెడ్డి నాయన స్వామి 23 ఆరాధన మహోత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడు తూ ఆరాధన ఉత్సవాల సందర్భంగా బుధ వారం,12 తేదీ, అశ్వర్థ నారాయణ స్వామి కళ్యాణం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలు గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి బండలాగుడు పోటీలు నిర్వహిస్తామని పోటీలో గెలుపొందిన వృషభ రాజు ములకు వారికి బహుమతులు అంది స్తామని ప్రతి ఒక్కరూ స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర -మదనపల్లి: మండలం లోని తరిగొండ గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దేవుడు భారత రాజ్యాంగ నిర్మాణకర్త డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయిం చలని తహసిల్దార్ వినతి పత్రం అంద జేశారు తహసిల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే స్థలాన్ని కేటాయిస్తామని యువకులకు తెలియజేశారు ఈ కార్యక్రంలో జనసేన పీలేరు ఇంచార్జి బి దినేష్, గుర్రంకొండ హౌస్ పదే చైర్మన్ నక్క గోపి మరియు తరిగొండ న యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

13 న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఫిబ్రవరి 13 న చిట్వేల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ అధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చిన్నయ్య సోమవారం చిట్వేల్ మండలంలో పర్యటించారు. తహశీల్దారు కార్యాలయం వద్ద ఫిబ్రవరి 13 తారీఖున గురువారం రోజున పేదలకు అండగా నిలబడి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యం రమణయ్య, సుబ్రమణ్యం, వెంకటసుబ్బమ్మ,పెంచలమ్మ,శీను, అంకమ్మ తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని చౌదరివారి పల్లె 125 ఎకరాలు, బుదవాడ 30, కమ్మవారిపల్లె 30 ఎకరాలలో రైతులు నకిలీ విత్తనాలతో పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయ అధికారులు జిల్లా అధికారులకు నివేదిక ఇవ్వడంతో అందులో భాగంగానే జిల్లా కృషి విజ్ఞాన కేంద్ర ఎన్జీరంగా శాస్త్రవేత్తలు వీరయ్య, శ్రీ లీల పంట పొలాలను పరిశీలన చేసి రైతులతో వారి నుండి వివరాలను సేకరించారు. నివేదికను పరిశీలన చేసి త్వరలో అధికారులకు అందజేస్తామని రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, సచివాలయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

హజ్రత్ నాదిర్ షా వలి ఉరుసు ఘనంగా ముగింపు

కడప నగరంలో నాతియ కవి సమ్మేళనం

విశాలాంధ్ర-కడప క్రైం : కడప నగరంలో ప్రతి సంవత్సరం జరిగేలా, ఈ సంవత్సరం కూడా ఆస్తానా-ఏ- నాదిర్ షా వలి కమిటీ ఆధ్వర్యంలో, అమీరున్నీసా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ కడప,మరియు బజ్మె జకీ సంయుక్తంగా ఒక ఘనమైన నాతియ కవి సమ్మేళనంను నిర్వహించారు. ఈ ముశాయరా అధ్యక్షతను హజ్రత్ సైద్ షా మోహమ్మద్ హుస్సేని బాషా షేహమీరీ పీఠాధిపతి ఆస్తానా-ఎ- షేమీరీయా వహించారు. ముశాయరాలో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు వీ.ఎస్. అమీర్‌బాబు, కాంగ్రెస్ నాయకుడు అఫ్జల్ ఖాన్, సామాజిక సేవకులు సలహుద్దీన్,సయిద్ నజర్ సా సాహిబ్, కవులు కథ రచయిత ఘౌస్ ఖాన్ ఆరీఫ్ సాహిబ్ పాల్గొన్నారు.ముషాయిరా ప్రారంభం ఖురాన్ పఠనంతో ప్రారంభమైంది. దీనిని హాఫిజ్ ఘయాస్ ఖాన్ సాహబ్ పఠించారు. ఆ తర్వాత ఖలీల్ ఖాన్ ఖలీల్ సాహిబ్ నాతె-రసూల్‌తో ముషాయిరా ఆరంభించారు. ముషాయిరా అధ్యక్షతను నిర్వహిస్తూ హజ్రత్ సయ్యద్ షా హొసేని బాషా షేహమీరీ సాహిబ్ నాత్ రచనల ప్రాముఖ్యత దానికి ఉన్న దీవెనలను వివరిస్తూ ఆస్తానా కమిటీని ఈ ఘనమైన నాత్ కవి సమ్మేళనం నిర్వహణపై అభినందనలతో కూడిన సందేశం ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన వివిఎస్ అమీర్‌బాబు మాట్లాడుతూ ఉర్దూ భాష అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. ముఖ్య అతిథి జనాబ్ సయిద్ నజర్ సాహిబ్ కడప నగర చరిత్ర ముషాయిరాల ప్రాముఖ్యతపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనాబ్ మహ్మద్ షాహిద్, జనాబ్ సయిద్ నజర్, జనాబ్ అతా ఉల్లా అక్తర్, డాక్టర్ సర్దార్ సాహిల్, జనాబ్ ఘౌస్ ఖాన్ ఆరీఫ్, జనాబ్ ఇమ్తియాజ్ సా ఖీబ్, జనాబ్ ఖలీల్ ఖాన్ ఖలీల్, జనాబ్ మక్బూల్ అహ్మద్ మక్బూల్, జనాబ్ సాదిక్ వలి సాదిక్ ఇతర కవులు తమ అత్యుత్తమ నాత్ కవిత్వంతో సభను మహిపూర్ణం చేశారు. శ్రోతలు కవుల కవిత్వాన్ని పొగడుతూ ప్రశంసించారు.ముషాయిరా ముగిసే సమయంలో సయిద్ నజర్ సాహిబ్, ఆస్తానా కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ముషాయిరాను వచ్చే సంవత్సరానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

ఆల్బెండజోల్ మాత్ర పిల్లలకు సురక్షితం: జిల్లా ఆర్బియస్ కె అధికారి

విశాలాంధ్ర- పీలేరు -నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని బాధ్యతతో నెరవేర్చి పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించుటలో అందరూ సహకరించాలని జిల్లా ఆర్.బి.యస్.కె నిర్వహణ అధికారి డా: శివప్రతాప్ పిలుపునిచ్చారు. సోమవారం పీలేరు గ్రామీణ ప్రాంతాల్లో " డి-వార్మింగ్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా:శివప్రతాప్ పాల్గొని పిల్లలకు మంచి అలవాట్లతో నులిపురుగుల బారిన పడకుండా పిల్లలు తనను తాను ఎలా కాడుకోవాలో వివరించి, ముడుపుల వేముల, బోడుమల్లవారిపల్లి స్కూల్ మరియు అంగనవాడి పిల్లలకి మాత్రలు పంపిణీ చేసి అక్కడ టీచర్లకి ,ఆరోగ్య సిబ్బందికి కార్యక్రమ సక్సెస్ కి మెరుగైన సూచన సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డా: చంద్రశేఖర్ నాయక్, యం.ఇ. ఓ. పద్మావతి, హెచ్.ఇ. కొండయ్య,ఏఎన్ఎం రేణుక, వసుంధర,సి హెచ్ ఓ నాగముత్యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మేసా ప్రసాదును పరామర్శించిన అంజాద్ భాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాజారెడ్డి వీధి నందు 24వ డివిజన్ కార్పొరేటర్ ప్రమీల రాణి భర్త మేసా ప్రసాద్ అనారోగ్యంతో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి వచ్చిన వారిని సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష . పరామర్శించారు కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, ఈటే. రామచంద్రయ్య, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, సౌత్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తోట కృష్ణ, సోషల్ మీడియా నగర అధ్యక్షుడు నిశాంత్, మాజీ కౌన్సిలర్ రత్నకుమారి,సుశీల, నాయకులు మాస్టర్ అహ్మద్, బన్ను, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

ఆర్‌సీపీఈ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 7, 8వ తేదీలలో కమలాపురంలో జరిగిన యోగివేమన విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల పోటీలలో హ్యాండ్ బాల్ ఆటలో పురుషులు మరియు మహిళల విభాగంలో రెండవ స్థానం, సాఫ్ట్ బాల్ ఆటలో పురుషులు రెండవ స్థానం, మహిళలు మూడవ స్థానంలో విజేతలుగా నిలిచారు. వీరిలో దక్షిణ అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ పోటీకి నారాయణ, సూర్యం, రాజేష్, హరికృష్ణలు ఎంపిక అయ్యారు. అదేవిధంగా వీరిలో ఆల్ ఇండియా విశ్వవిద్యాలయ సాఫ్ట్‌బాల్ పోటీకి రవీంద్ర, గురుశివయ్య, రాజేష్, నారాయణ, సర్వేశ్వర రావు, రెడ్డి శేఖర్, సౌజన్య, అక్షిత, ఉషారాణి, నందిని ఎంపిక అయ్యారని, అంతర కళాశాలల పోటీల విభాగ అధిపతి డాక్టర్ పి.నరసింహ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు మరియు ఎంపికైన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రవిశంకర్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

178మంది విద్యార్థులు ఎంపిక



విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ వారు ప్రాంగణ ఉద్యోగ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష మరియు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెకానికల్, ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ బ్రాంచీల నుండి మొత్తం 178మంది విద్యార్థులను ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సిపాల్ జింక అశోక్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్మెంట్ ఆఫీసర్స్ మరియు అధ్యాపకులు ఎంపిక అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వానరానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు మార్కెట్ వద్ద సోమవారం సాయంత్రం వానరుడు రోడ్డు దాటుతూ ఉంటే గుర్తు తెలియని వాహనము ఢీకొని వానరుడు (కోతి) అక్కడికక్కడే మృతి చెంది. అదే సమయంలో అన్నమయ్య జిల్లా కడప నుంచి రాయచోటికి ఎండపల్లి గ్రామం బోయపల్లికి చెందిన మంజుల ఆనంద్ రాయచోటి బైకుపై వెళు తుండగా మార్గమధ్యంలో గువ్వలచెరువు మార్కెట్ చెక్పోస్ట్ వద్దకు రాగానే ఈ సంఘటన చూసి మానవత్వం చాటుకున్నాడు. అదే గ్రామానికి చెందిన రేఖం శివ ఆధ్వర్యంలో వానరుడుకి అంత్యక్రియలు చేయించారు.

ఉరుసు ఉత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-మదనపల్లి: హిందూ ముస్లింలకు ఐక్యతకు నిదర్శనమైన గుర్రంకొండ మండలం తరిగొండ గ్రామంలో వెలిసిన హజరత్ ఖాజా. సయ్యద్ మురాష వలి ఉర్స్ షరీఫ్ ఆహ్వానం దర్గా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాలలో ఉన్న ప్రముఖులకు ఆహ్వానం అందిస్తున్నారు. అందులో భాగంగా బెంగళూరులో సాఫ్ట్వేర్ నిర్వాహకులు లక్కా మురళిమోహన్ ను సాధరణ ఆహ్వానించారు. గ్రంథోత్సవం ఫిబ్రవరి 21, ఉరుసు 22 ఆదివారం నిర్వహించినట్లు తెలిపారు హిందూ ముస్లిం సోదరులు అందరూ పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో హజరత్ మురాషావలి దర్గా కమిటీ అధ్యక్షులు సమద్ భాష,, అలీ, బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు

పలు వార్డుల్లో కమీషనర్ పర్యటన

విశాలాంధ్ర- ప్రొద్దు టూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల పాఠశాల వద్ద ఉన్న కాలువ యందు పేరుకుపోయిన సిల్ట్‌ను పారిశుధ్య కార్మికులచే తొలగించారు. అదేవిధంగా వైయంఆర్ కాలనీలోని పార్కును పరిశీలించడం జరిగింది. అలాగే అక్కడ ఉన్న టీ షాప్ యజమానికి టీ కప్పులను డస్ట్ బిన్నులలో వేయాలని ఆదేశించారు. అలాగే పెద్దమ్మ తల్లి చెట్టు వద్ద ఉన్న చెత్త పాయింట్‌ను పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. అదేవిధంగా కొర్రపాడు రోడ్డులోని డంప్ యార్డ్ నందు ఎరువు తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎం.గోవిందరెడ్డి మరియు యస్.నూర్ బాష మరియు వి.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

24 ఏళ్ళ కు కలిసిన పూర్వవిద్యార్థులు

విశాలాంధ్ర -మదనపల్లి:- పట్టణంలోని హోప్ హై స్కూల్ లో 2001-2002 సంవత్సరములో 10 వ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం పాఠశాల నందు కలుసుకున్నారు. దాదాపు 24 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం లో పాల్గొని అప్పటి ఉపాధ్యాయులను కలుసుకొని వారి ఆశీస్సులు పొందారు. గతంలో విద్యార్థులగా ఉన్నప్పటికీ తీపి గుర్తులను జ్ఞాపకం చేసుకొని అప్పటి కీ ఇప్పటికి విద్యార్థుల్లో చాలా మార్పులు వచ్చాయని అంతేకాకుండా నేడు టెక్నాలజీ పెరగడంతో గురువులను గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోనే ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీత కుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు సుగుణమ్మ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, పేద మధ్య తరగతి ప్రజలకు కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు కొత్త రేషన్ కార్డుకు అప్లై చేసుకునే సౌకర్యంతో పాటు అందులో మార్పులు చేర్పులకు సంబంధించిన అవకాశం కల్పించాలన్నారు. కొత్త రేషన్ కార్డు నియమ నిబంధనలు ఇంతవరకు ప్రారంభించలేదని ఒక వేళ ప్రారంభిస్తే సంక్షేమ పథకాలపై అప్లై చేసుకోవడంతో పాటు సివిల్ సప్లై ద్వారా రేషన్ ఇవ్వాల్సి వస్తుందని ఒక సదుద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైన డబుల్ ఇంజన్ కూటమి నాయకులు జిల్లా సంబంధిత అధికారులతో చర్చలు జరిపించి పేద ప్రజలకు ఉచిత రేషన్‌కార్డు ఇప్పిచడంతో పాటు వారి సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుగా కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజుతో పాటు సభ్యులు రమణ, ప్రవీణ్, సుబ్బయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ పరీక్షపై చర్చాచర్చ కార్యక్రమం

వీక్షించిన శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు

విశాలాంధ్ర- పీలేరు: పరీక్ష లకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలోని సుందరవనంలో నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని పీలేరు శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమవారం ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణలక్ష్మి మాట్లాడుతూ, "ఈరోజు మా విద్యార్థులు పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని వీక్షించారు. ఇది వారికి ఎంతో ఉపయోగకరంగా అనిపించింది. పరీక్షల సమయంలో వచ్చే అనుమానాలు, ఒత్తిడిని ఎలా ఎదుర్కొవాలనే అంశాలను ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో స్పష్టంగా, సోదాహరణంగా వివరించారు. విద్యార్థులకు పలు ముఖ్యమైన విషయాలు కూడా బోధించారు.ప్రధానంగా, ఒత్తిడిని పట్టించుకోవడం కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, కంటినిండా నిద్రపోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ప్రధానమంత్రి సూచించారు. శ్రీ భువన విద్యాలయ విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా అనిపించిందని, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని మేము సంతోషిస్తున్నామని గుణ లక్ష్మి అన్నారు.

గోతిలో పడిన గుర్తు తెలియని వాహనం

విశాలాంధ్ర-గాలివీడు : మండలం లోని గోరాన్ చెరువు పరిధి గుట్ట క్రాస్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏపీ05డిజె 6549 నంబర్ గల కారు గోతిలో పడివుంది. కారు కొత్తగా ఉన్నప్పటికీ తలక్రిందులుగా పడి వాహనం ముందువైపు అద్దాలు ధ్వంశమయ్యాయి.అయితే ఆ వాహనం ప్రమాదవశాత్తు పడిపోయిందా లేక ఉద్దేశపూర్వకంగా గోతిలో పడేశారా అనే విషయం తెలియాల్సి వుంది.ఇదే విషయమై స్థానికులను ఆరా తీయగా గత పదిహేను రోజులుగా ఆకారు అలాగే పడివుందని వారు స్పష్టం చేశారు. అనుమానాస్పదంగా ఉన్న కారు ప్రధాన రహదారి ప్రక్కనే వుండటంతో అటువైపుగా వెళ్లేవారు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలని,అర్హులైన పేదలందరికీ వ్యవసాయ భూమిని పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బికేఎంయు జిల్లా కార్యదర్శి కృష్ణప్ప, తంబళ్లపల్లె, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శులు మనోహర్ రెడ్డి,మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్న ఇల్లు లేని పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు మరియు ఇంటి నిర్మాణ ఖర్చు నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క ఇంటి స్థలం కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే తంబళ్లపల్లి, మదనపల్లి నియోజకవర్గంలో ఎనిమిదో విడత భూ పంపిణీ చేపట్టి, అర్హులైన నిరుపేదలందరికీ వ్యవసాయ భూమిని రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మొలకలచెరువు మండలం కార్యదర్శి అంజనప్ప, తంబయ్య చెట్టి,నారాయణస్వామి, మల్లికార్జున, శంకర,మదనపల్లి నాయకులు మాధవ్,రెడ్డి,హరి, శంకరమ్మ, లక్ష్మీదేవి,నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలకు జాతీయ స్థాయిలో ఏఏఏ రేటింగ్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి కు జాతీయ స్థాయి లో టాప్ 20 కళాశాల గా ఏ.ఏ.ఏ రేటింగ్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ అన్నారు. జాతీయ స్థాయిలో యెన్.పీ.టి.ఈ.ఎల్ వారు ఆన్లైన్ లో జులై - డిసెంబర్ 2024 సెషన్ లో నిర్వహించిన పరీక్షల్లో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 7480 సర్టిఫికెట్ కోర్సెస్ కు హాజరు కాగా అందులో 5734 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి లో యెన్.పీ. టీ. ఈ. ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక, 90 మందికి గోల్డ్ రేటింగ్, సిల్వర్ 1024 మరియు ఎలైట్ 2765 కి లభించిందని అంతే కాకుండా కళాశాలకు ఏ.ఏ.ఏ రేటింగ్ తో పాటు టాప్ 20 లో మిట్స్ కళాశాల 12 వ ర్యాంక్ గా గుర్తింపు ను అందించినట్లు ఆయన అన్నారు.చెన్నై లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ లో జరిగిన అవార్డు ల కార్యక్రమం లో కళాశాల మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ పృధ్వి రాజన్ ఈ అవార్డు ను అందుకున్నట్లు తెలిపారు. కళాశాల కు యెన్.పీ. టీ. ఈ. ఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులు చేసిన కృషికి కలశాల కరెస్పాండెంట్ డాక్టర్ యన్ విజయభాస్కర్ చౌదరి విద్యార్థులు మరియు అధ్యాపకులు చేసిన కృషికి గాను మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు అల్బండజోల్ మాత్రలు వేసిన కౌన్సిలర్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలోని అరవింద ఇంటిగ్రల్ పాఠశాల నందు 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి అల్బండజోల్ మాత్రలను వేశారు. ఆరోగ్య వంతమైన పిల్లల కోసం అల్బండజోల్ మాత్రలను వేసి నులి పురుగులను నిర్మూలించి రక్తహీనతను అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ 1వ సంవత్సరం నుండి 19సంవత్సరాల పిల్లల్లో ఈ నులి పురుగుల సమస్య ఉంటుందని కావున సంవత్స రానికి రెండు సార్లు అనగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బండజోల్ మాత్రలను అంగన్వాడి, స్కూల్స్, కాలేజీల నందు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఓ సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు మల్లేశ్వరమ్మ, సునీత, ఉపాధ్యాయులు మరియు ఆశలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకునికి పరామర్శ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బి.కోడూరు మండలం ఇత్రంపేట గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి కుమారుడు రవి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. కాగా ప్రస్తుతం వారి చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే బద్వేలు నియోజకవర్గం యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, రవిని పరామర్శించి అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, ఉప సర్పంచ్ రవి చంద్రారెడ్డి, పుల్లారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన

విశాలాంధ్ర- కడప క్రైం : జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధారణ ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, ట్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

చాపల విజయలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : చాపల విజయలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం అని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండలంలోని బొమ్మవరం గ్రామానికి చెందిన చాపల వెంకటసుబ్బారెడ్డి భార్య విజయలక్ష్మి ఆకస్మికంగా మృతి చెందడం భాదాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.విజయలక్ష్మి మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి,స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

కార్పొరేషన్ రుణాలకు 12 వరకు గడువు

విశాలాంధ్ర-గాలివీడు: బీసీ, ఈడబ్ల్యూఎస్,మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకునేవారికి ఈనెల 12 వరకు గడువు ఉన్నట్లు ఎంపిడిఓ జవహర్ బాబు పేర్కొన్నారు.సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను గాలివీడు మండలానికి స్టేట్ బ్యాంకు ద్వారా 26 యూనిట్లు కేటాయించగా అందులో బీసీ-8, ఈడబ్ల్యూఎస్-1, కాపు-4,మైనారిటీ-13 వున్నాయి.

ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మత్స్యకారులు పేద బడుగు బలహీనవర్గాల జీవనభృతి కోసం సోమవారం మైదుకూరు ఎర్ర చెరువులో చేప పిల్లలను వదలడం జరుగుతుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఈ ఎర్ర చెరువులో చేప పిల్లలను వదిలామని కానీ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ పేదల కోసం లక్ష చేప పిల్లలను వదులుతున్నామని అవి పెరగడానికి అవసరమైన నీటిని కూడా ఎస్సార్ వన్ ద్వారా ఎర్ర చెరువు నింపుతున్నామని అన్నారు. అన్ని వనరులను ప్రజలకు అందిస్తూ మైదుకూరును అన్ని రంగాలలో సశ్య శ్యామలం చేయడమే కాకుండా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో మైదుకూరు టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, చాపాడు మండల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, మిల్లు శీను, పుట్టా ప్రభాకర్ యాదవ్ ధనపాల జగన్, ఏపీ రవీంద్ర, బి.ఎన్. శీను, ఆర్ శ్రీనివాసులు, కటార్ కృష్ణ, ఆకుల కృష్ణయ్య, మాదం రమణ, యాపరాల చిన్న, గుండం రాజు సుబ్బయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా శరత్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా ముగిసిన విషయం విదితమే. ఈ సభల్లో ఎర్రగుంట్లకు చెందిన శరత్‌కుమార్‌ను ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ, కొప్పర్తి పారిశ్రామికవాడ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లాలోని నిరుద్యోగ సమస్యలు, యువత హక్కులకై భవిష్యత్ కార్యాచరణ వేదికగా మహా సభలు జరిగినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలోని 2 లక్షల 50వేల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగమా లేక ఉపాధి మరియు యువత హక్కులకై పోరాడతామని పేర్కొన్నారు.

జిల్లాస్థాయి పోటీలో బంగారు పతకం సాధించిన బీరం విద్యార్థి

విశాలాంధ్ర- చెన్నూరు : విశ్వవిఖ్యాత, నట సార్వ భౌమా నందమూరి తారకరామా రావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ఎం.ఆర్. గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వారు నంద్యాల జిల్లాలో 9వ తేదీ నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గురు రాఘవ కార్తీక్ సీనియర్ విభాగంలో పాల్గొని ప్రథమ బహుమతి పొంది బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. సోమవారం బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల కరస్పాండెంట్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ చిత్రకళ అనేది మన మనసులోని భావాలను స్వేచ్ఛగా వెలిబుచ్చే ఒక సాధనం అని, కలలు అందరికీ వస్తాయి కానీ వాటి కోసం అహర్నిశలు కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగడం అనేది ఒక బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు మాత్రమే సాధ్యమన్నారు. తమ పాఠశాలలో చదువు, క్రీడలతోపాటు చిత్రలేఖనం, సంగీతం, నాట్యం వంటి లలిత కళలను కూడా విద్యార్థుల కు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బహుమతి సాధించిన విద్యార్థిని మరియు హస్తకళ ఉపాధ్యాయుడైన పవన్ కళ్యాణ్‌ని సత్కరించారు. కార్యక్రమంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం : రాయచోటి నియోజకవర్గంలో నిర్మించే సిమెంట్ రోడ్లు నాణ్యతగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రామాపురం మండలం, బండపల్లి గ్రామంలో 7.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం గతంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంట్రాక్టర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను నాణ్యతగా చేపట్టాలని ఎక్కడైనా నాణ్యత లోపం ఉన్నట్లయితే సహించేది లేదన్నారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బండపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధుల ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్. ఈ కార్యక్రమంలో చెన్న కృష్ణారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి. రెడ్డి కుమార్. రామచంద్ర. భయ్యా రెడ్డి. రెడ్డి బాబు. పప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి నారాయణరెడ్డి. బసిరెడ్డి. వెంకటరమణ. కరుణాకర్ రెడ్డి. గంగాధర్. రవిశంకర్ రెడ్డి. ఎంఎల్ వెంకట్రామారెడ్డి. సురేందర్ రెడ్డి. ధర్మారెడ్డి. రేఖంబ్రదర్స్. చిలేకంపల్లి శివారెడ్డి. సూరం శివారెడ్డి. నేరసుపల్లి సహదేవరెడ్డి. ఎం ఎల్ శివ శంకర్ రెడ్డి. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌తో ఎంపీలు అవినాష్‌రెడ్డి, గురుమూర్తిలు భేటీ

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవితో సోమ వారం కడప, తిరుపతి ఎంపీలు వైఎస్ అవినాష్ రెడ్డి, గురుమూర్తిలు భేటీ అయ్యారు. ఆ మేరకు మంత్రికి రైళ్ల రాకపోకల గురించి వినతిపత్రం అందజేశారు. పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో మంత్రిని కలుసుకుని సమ స్యలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతిపత్రంలో సమమ ర్పించిన అంశాల వివరలిలావు న్నాయి. చెన్నై-అహ్మదాబాద్ మధ్య నడిచే వారపు రైలు (రైలు నంబర్ –22919/ 22920) రైల్వే ప్రయాణికుల ప్రయోజ నార్ధం చెన్నై నుండి అహ్మదాబాద్ కు వెళ్లే రైళ్లను కడప రైల్వే స్టేషన్‌లో తప్ప కుండా ఆపేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం తిరుపతి నుండి షిరిడి నగరాలకు వారానికి ఒక్కసారి రైల్ సౌక ర్యం ఉంది, అలా కాకుండా భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడీ కి రైల్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్‌ను కలుసుకుని యురేనియం ప్రాజెక్టులో నెలకొన్న సమస్యలపై లేఖ ద్వారా తెలియచేసి వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యం

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యమైన వంతమైన పిల్లలు అవుతారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు అన్నారు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం భాగంగా సోమవారం ఒంటిమిట్టలో పర్యటించారు. ప్రభుత్వ హై స్కూల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ ఒంటిమిట్ట వైద్యాధికారి డాక్టర్ హిమ శ్వేత వైద్య అధికారులు వెంకటసుబ్బయ్య సునీల్ భాష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-కడప : ఆప్కాస్ రద్దు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని కడప జిజిహెచ్ వద్ద ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆప్కాస్ వ్యవస్థను తీసివేసి గతంలో మాదిరిగానే థర్డ్ పార్టీ కాంట్రాక్ట ర్ ఇవ్వాలని 6 వ తేదీ జరిగిన క్యాబినెట్ సమావేశంలో చర్చించినట్లు పత్రికల ద్వారా తెలిసింది. ఇలా చేయడం వల్ల పేదలను పేద కార్మికులను మరింత పేదలుగా మార్చడమేనన్నారు. ఈ ప్రభుత్వ ఉద్దేశమా అని వారు ఎద్దేవ చేశారు. ఆప్కాస్ విధానం ఉండడం వల్ల కార్మికులకు నెలనెలా ఖచ్చితంగా వేతనాలు వస్తున్నాయి. పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు జరుగుతుంది. అదే థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఇస్తే కార్మికులను భూమి మీద నుంచి నూతిలో పడేసినట్లే ఎందుకంటే ఇప్పుడు అవుట్సోర్సింగ్ విధానంలో ఉన్న శానిటేషన్ కావచ్చు సెక్యూరిటీ కావచ్చు వారికి జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదు.పిఎఫ్ చట్టం ప్రకారం పిఎఫ్ సక్రమంగా కట్టడం లేదు. ఈఎస్ఐ చట్టం ప్రకారం ఈఎస్ఐ సక్రమంగా కట్టడం లేదన్నారు. ఏ కార్మికుడైన మాకు వేతనాలు ఇవ్వండి మాకు పిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా కట్టండి మాకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వమని అడిగితే వారి మీద కక్ష సాధింపు చర్యలకు కాంట్రాక్టర్లు పాల్పడుతున్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి అనుభవించే కార్మికులకు అందరికీ తెలుసు నని పేర్కొన్నారు. ఆప్కాస్ రద్దు అయితే రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది కార్మికులను ఇబ్బంది పెట్టే ప్రక్రియ మొదలవుతుంది. కార్మికులు బతకలేని పరిస్థితుల్లో అప్పుల పాలు కావడం ఖాయం. అప్పులు తీర్చలేని సమయంలో ఆత్మహత్యలు కూడా చేసుకునే దానికి వెనుకాడని పరిస్థితి అన్నారు. గతంలో ఔట్సోర్సింగ్ కార్మికులను చాలామందినే ఈ రాష్ట్రంలో చూసామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తా ఉన్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ రద్దు అనే అంశాన్ని పక్కనపెట్టి ఆప్కాసులు ఉండే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆప్కాస్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ కోశాధికారి బి.బాలాజీ రావు, రామకృష్ణ, ఏసన్న, సుదర్శన్, కార్యదర్శులు కొండయ్య, చెన్నయ్య, సురేష్, ల్యాబ్ కమిటీ సభ్యులు జయరాం, కన్నయ్య, జయసుధ, మరియమ్మ,గాంధీ నాయక్ శ్రీనివాసులు, సుబ్బారావు, పవన్,కార్మికులు జయ కాంత్ ప్రసాద్, బి.నాగేంద్ర, డి.వి.రమణ, సుబ్బరాయుడు, నరసయ్య ఆప్కాస్ కార్మికులు పాల్గొన్నారు.

శ్రీవిద్యానికేతన్ విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో అవార్డు

విశాలాంధ్ర –రాజంపేట: రాష్ట్రస్థాయి అబాకస్ సీనియర్, జూనియర్ లెవెల్స్ పోటీలు విజయవాడలో ఆదివారం నిర్వహించారు.ఈ పోటీలలో అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన శ్రీ విద్యా నికేతన్ హై స్కూల్ విద్యార్థి శివ చైత్రిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో మూడవ తరగతి నుంచి జూనియర్ లెవల్ 1 విభాగంలో తృతీయ స్థాయి విజయం సాధించి అవార్డు పొందారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన చిన్నారులు ను శ్రీ విద్యా నికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అబ్బూరి ప్రభాకర నాయుడు, ప్రిన్సిపాల్ సుప్రియ లు అభినందించారు.

షేక్ మహమ్మద్ యూసుఫ్ బాషను అభినందించిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : తంబళ్లపల్లె మండలం, తంబళ్లపల్లె టౌన్ కు చెందిన షేక్ మహమ్మద్ యూసుఫ్ నేపాల్ లో ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో ఇండియా పాకిస్తాన్ పై జరిగిన షూటింగ్ బాల్ లో ఇండియా తరపున ఆడి గెలుపొందడం జరిగింది. దీంతో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారి షూటింగ్ బాల్ లో గోల్డ్ మెడల్ సాధించిన షేక్ మహమ్మద్ యూసుఫ్ భాషను అభినందించారు. షూటింగ్ బాల్ లో మహమ్మద్ యూసుఫ్ ఇండియా తరపున ఆడి మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని మహమ్మద్ యూసుఫ్ భాష ఇలాంటి మరిన్ని క్రీడా పోటీలలో పాల్గొని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

అడవి పందుల విధ్వంసం

4 ఎకరాల వేరుశనగ పంట నష్టం

విశాలాంధ్ర –సుండుపల్లె: మండల పరిధిలోని మాచి రెడ్డిగారిపల్లె పంచాయతీ బండివాండ్లపల్లికు చెందిన సుబ్రహ్మణ్యం అనే రైతు నాలుగు ఎకరాల వేరుశనగ పంటను వేసాడు. ఆదివారం రాత్రి అడవి పందులు చేతికిఅంది వచ్చిన వేరుశనగ పంట పొలాన్ని తినేసాయని పూర్తి స్థాయిలో నష్టపోయానని రైతు ఆవేదన వెక్తం చేస్తున్నాడు, ప్రభుత్వం,అటవీ అధి కారులు తమ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. సోమవారం అటవీ అధికారులు లు పంట పొలాన్ని పరిశీలించారు.